యాసంగి ఆశలు ఆవిరి..

● అడుగంటిన ఆర్డీఎస్ ఆనకట్ట ● ఆందోళనలో రైతులు

అయిజ : ఆర్డీఎస్ ఆనకట్ట

అయిజ, మార్చి 22: యాసంగి పంటలు చేతికొచ్చే సమయంలో సాగునీరందక పంటలు ఎండిపో తుండటంతో రైతుల ఆశలు ఆవిర వ్తుున్నాయి. కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టలో నీళ్లు అడుగంటిపోవడంతో ఇక సాగునీరు అందక పోకు చ్చని దిక్కుతోచని స్థితిలో ఆవేదనకు లోనవుతున్నారు. ఆర్డీఎస్ ప్రధాన కాల్వకు సాగునీరు పూర్తిగా నిలిచి పోయింది. అలం పూల్ నియోజకవర్గంలోని ఆర్డీఎస్ ఆయకట్టులో యాసం గిలో సాగుచే సిన పంటలకు సాగునీరందక పొలాలు నెరెలు వారేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఇప్పటికే వరి పంటలు ఎండుతున్నాయి. నాలుగైదు రోజుల్లో ఆయకట్టులో సాగైన వరి, మొక్కజొన్న పంటలు ఎండుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ సర్కారు సకాలంలో స్పందించి కర్ణాటకతో మాట్లాడి టీబీ డ్యాం నుంచి 3టీఎం సీ నీటిని విడుదల చేయించాలని ఆయా కట్టు రైతులు ప్రభుత్వం, అధికారులను కోరు తున్నారు.

టీబీ డ్యాంలో నీటి నిల్వ

కర్ణాటకలోని తుంగ భద్ర డ్యాంలో నీటి నిల్వ తగ్గుతోంది. కర్ణాటక, ఏపీ రాష్ట్రాల సాగు, తాగునీటి అవసరాలకు డ్యాం ద్వారా నీటిని విడుదల చేస్తుండటంతో నీటి మట్టం తగ్గుతోంది. శనివారం అవుట్‌ఫ్లో 6,273 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల గరిష్ట సామర్థ్యం కలి గి లో ప్రస్తుతం 17.455 టీఎం సీ నీటి నిల్వ ఉన్నది. 1633 అడుగుల పూర్తిస్థాయి నీటి మట్టానికి గానూ, ప్రస్తుతం 1596.61 అడుగులు ఉన్నట్లు టీబీ బోర్డు సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

అక్రమ అరెస్ట్‌లతో ప్రజాపోరాటాన్ని ఆపలేరు

● బీఆర్ఎస్‌వీ జిల్లా కో-ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య ● జిల్లాల్లో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

అయిజ : పోలీస్ స్టేషన్ ఆవరణలో కుర్వ పల్లయ్య, నాయకులు

అయిజ, మార్చి 22 : విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చలో అసెంబ్లీకి పిలు పుచ్చిన బీఆర్ఎస్‌వీ శ్రేణులను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్‌వీ జిల్లా కో-ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టే షన్ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు శుక్రవారం అర్ధరాత్రి హైదరాబాద్ నుంచి పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయానికి చేరుకునేలోపే పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టే షన్‌కు తరలించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని శాంతి యతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న తమను అరెస్టు చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కారు ఎజెండాగా పెట్టుకున్నదని మండిపడ్డారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్‌వీ మాజీ పట్టణా ధ్య క్షుము కుర్వ పల్లయ్య, రాజు, రమేశ్ బాబు ఉన్నారు.

కొత్తకోటలో..

కొత్త కోటు, మార్చి 22 : అక్రమ అరెస్టులతో ప్రజా వ్యతిరేకతను రూపుమాపలేరని భారత రాష్ట్ర సమితి వనపర్తి జిల్లా నాయకులు శ్రీనివాసులు అన్నారు. అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటా యించాలని, పేద విద్యార్థులకు ఫీజు రీయిం బ్స్‌మెంట్ బకా యిను తక్షణమే విడుదల చేయాలని కోరారు. అందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఇచ్చిన పిలుపు మేరకు శనివారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బీఆర్ఎస్‌వీ వనపర్తి జిల్లా నాయకుడు శ్రీనివాసులు, కొత్తకోట బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు వికాస్, మహేశ్, రాజ్ కుమార్, రవికుమార్, చంద్ర శేఖర్, శివలను ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టే షన్‌లో నిర్బంధించినట్లు ఆయన తెలిపారు.

ధరూరులో..

ధరూరు, మార్చి 22 : అక్రమ అరెస్ట్‌లతో ప్రజాపోరాటాన్ని ఆపాలనుకోవడమే ప్రజాపాలన సర్కారు లక్ష్యమా అని బీఆర్ఎస్ నాయకుడు వెంక టేశ్‌నాయుడు అన్నారు. హామీల అమలు కోసం శనివారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండ, ప్రశ్నించే గొంతుకలను అరెస్ట్‌ల పేరిట పోలీస్ స్టేషన్‌కు తరలించి అణచివేయాలనుకుంటే, ఉద్యమం ఉప్పెనై లేస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ అబ్రహాం వెస్లీ, నాయకుడు రవీందర్ నాయుడు ఉన్నారు.

ధరూరు పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

కొత్తకోట బీఆర్ఎస్‌వీ నాయకులను అరెస్టు చేసిన పోలీస్ విభాగం

సర్వే చేసి నివేదిక సమర్పించాలి

● కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఐటీ టవర్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

వనపర్తి టౌన్, మార్చి 22 : వనపర్తి జిల్లాలో ఐటీ టవర్ నిర్మాణానికి ప్రతిపాదిత స్థలానికి సంబం ధించి సర్వే చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఐటీ టవర్ నిర్మాణం కోసం ఇదివరకు ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. సంబంధిత స్థలం ఐటీ టవర్ నిర్మాణానికి అన్ని విధాలుగా అనువైనదేనా కాదా అనే విషయంపై పరి శీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐటీ టవర్ నిర్మాణానికి ప్రతిపాదిత స్థలానికి సంబం ధించి మరోసారి సర్వే చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, సర్వే అధికారులు ఉన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌లకు పాల్పడి

యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

● ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, మార్చి 22 : యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ తదితర యాప్‌లకు అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని ఎస్పీ తోట శ్రీనివాసరావు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. నేటి సమాజంలో సాంకేతిక పరి జ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరి గిందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఇంటర్‌నెట్‌ను ఉపయో గిస్తున్న క్రమంలో సైబర్ నేరగాలు అన్‌లైన్ గేమిం గ్‌లో ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదిం చవచ్చని ఆశ చూపి పెద్ద మొత్తంలో కుచ్చు టోపీ పెడు తున్నట్లు తెలిపారు. అలాంటి వారికి యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటిని ఆడి డబ్బులు పొగొట్టుకొవద్దని సూచించారు. ఆన్ లై గేమిం గ్‌లకు ఎవ రై సహకరించి వాటికి పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

దళితవాడలో సర్వే చేయాలి

అమరచింత, మార్చి 22 : పురపరి ధిలోని ఐదు వార్డు దళితవాడలో సర్వే నెంబర్ 506 భూమిలో ప్రభుత్వ భూమి ఎంత ఉందో సర్వే చేయాలని శనివారం కేపీపీఎస్ నాయకులు రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా కేపీపీఎస్ నాయకులు ఆజయ్, అరుణ్‌కుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం దళితులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు సర్వే నెంబర్ 506లో 9 ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వగా చాలా మంది దళితులు ఇంటి నిర్మాణాలు చేసుకున్నారు. కగా ఇప్పుడు ఆదే కాలనీకి చెందిన ఓ వ్యక్తి ఒక్క ఎకరా మూడు గుంటల భూమి తన పేరుపై రిజిస్టే షన్ ఉందని, ఇళ్ల స్థలాలుగా మార్చేందుకు ప్రయత్నం చేయడంతో మరో వ్యక్తి తమ పేరుపై ఉందని గోడవలకు దిగి పోలీసు స్టేషన్‌ల్లో కేసుల వరకు వెళ్లారన్నారు. దళితల మధ్య గొడవలు ముదరక ముందే రెవెన్యూ అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూమిగా ఉంటే హద్దులను ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు.

మంచి లక్ష్యాన్ని ఎంచుకోవాలి

గద్వాల అర్బన్/గట్టు, మార్చి 22 : విద్యార్థులు చదువు అనంతరం మంచి లక్ష్యాన్ని ఎంచుకొని ప్రయత్నం చేస్తే తప్పకుండా విజయం వరిస్తుందని జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి గంట కవి తాడో పేర్కొన్నారు. శనివారం కేటిదొడ్డి మండలంలోని పాతపాళ్లెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ క్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఏకగ్రతతో చదవాలని, మంచి, చెడు రెండు మార్గాలు వచ్చే క్రమంలో మంచి మార్గాన్ని ఎంచుకోవాలని సూచించారు. అలాగే బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై కూడా అవగా హన కల్పించారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు వెంకటేశ్వర్, ఉపాధ్యా యులు ఉన్నారు.

నేడు లబ్ధిదారులకు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మల్దకల్, మార్చి 22 : కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు దరఖాస్తు చేసుకున్న మండలంలోని వివిధ గ్రామాల్లోని 95 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూ రై చెక్కులను జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం పంపిణీ చేయనున్నట్లు తాసీల్దార్ షాహి దబేగం శనివారం తెలిపారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. కావున లబ్ధిదారులు జిల్లా కేంద్రానికి తరలిరావాలని కోరారు.

వ్యవసాయ పనిముట్లకు

బడ్జెట్ కేటాయింపు

గట్టు, మార్చి 22 : వ్యవసాయ యంత్రికరణలో భాగంగా 2004-05 సంవత్సరానికి ఎస్ ఎం ఏం పథకం కింద మహిళ రైతులకు 50శాతం సబ్సిడీపై పనిముట్లను అందజేయడానికి గట్టు మండలానికి రూ.2.70లక్షలు మంజూ రైనట్లు మండల వ్యవసాయాధికారి హనుమంతు రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ నిధులను 20 యూనిట్లకు వెచ్చిం చున్నారిని పేర్కొన్నారు. యూనిట్ల కింద బ్యాటరీ స్ప్రేయర్లు, రోట మోర్లు, టైవాన్ స్ప్రేయర్లు, కట్టి మోర్, ఎంబీ ఫ్లాగ్, కేజీ వీల్స్ అంద జేస్తామని తెలిపారు. ఆసక్తి గల మహిళ రైతులు ఈనెల 26వ తేదీలోగా సంబంధిత ఏఈవోలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అయిజ, మార్చి 22: పట్టణంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఫీడర్ (టౌన్ - 3) ఏర్పాటుకు టౌన్ - 2 ఫీడర్ తోపాటు శాంతినగర్-1 33/11 కేవీ, వెంక టాపురం సబ్ స్టేషన్ పరి ధిలో కొత్త 33కేవీ లైన్ ఏర్పాటు చేస్తున్నందున ఆదివారం ఉదయం 9గంటల నుంచి 1 గంట వరకు వెంకటా పురం సబ్‌స్టే షన్‌పై ఎల్‌సీ తీసు కోవడంతో సబ్ స్టేషన్ పరి ధిలోని ఆయా కాల నీ తోపాటు వెంకటాపురం, యాపదిన్నె, గుడు దొడ్డి గ్రామాలకు విద్యుత్ సర ఫా నిలి పివేయనున్నట్లు ఏడీఈ గోవిందు, ఏఈ నరేందర్ తెలిపారు. ఆయా గ్రామాల విద్యుత్ వినియోగ దారులు, రైతులు విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

యువకుడిపై

పోక్సో కేసు నమోదు

● 14 రోజులు రిమాండ్‌కు తరలింపు

అమరచింత, మార్చి 22 : మైనర్ బాలికతో ఓ యువకుడు అసభ్యంగా ప్రవర్తించడంతో బాలిక తల్లి ఫిర్యాదు మేరకు ఆ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లుగా ఆత్మకూర్ ఎస్సై నరేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకూర్ పోలీసు స్టేషన్‌లో శనివారం ఓ ప్రకటనను విడుదల చేశారు. పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన దండు రవి అనే యువకుడు ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో గమనించిన బాలిక తల్లి ఫిర్యాదు చేయడంతో విచారణ చేసి రవిపై కేసు నమోదు చేసి ఆత్మకూర్ మున్సిఫ్ కోర్టులో హాజరుపర్చడంతో న్యాయమూర్తి ఆదేశం మేరకు యువకు డి 14 రోజులు రిమాండ్‌కు తరలించినట్లుగా ఆత్మకూర్ ఎస్సై నరేందర్ తెలిపారు.

పట్టణంలో తాగునీటి తిప్పలు

ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న సిబ్బంది

అమరచింత, మార్చి 22 : వేసవికాలం ప్రారంభంలోనే పట్ట ణంలోని ప్రజలకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. పట్టణంలోని వాటర్ ట్యాంకులకు రామన్‌పాడ్ ప్రాజెక్టు నుంచి పైపులైన్ ద్వారా తాగునీటి సరఫరా కొన సాగుతుండగా శుక్రవారం అర్ధరాత్రి నుంచి పై పులైన్ల మరమ్మతులతో సవరమ్మ ఆలయ సమీపంలో ఉన్న పంప్‌హౌస్‌కు తాగునీటి సర ఫా నిలిచి పోవడంతో జెడ్పీ పాఠశాలతోపాటు బీసీ కాలనీ, పట్ట ణంలోని పలు వార్డులకు తాగునీటి నిలిచిపోగా మున్సిపల్ సిబ్బంది కమిషనర్ దృష్టికి సమస్య వివరించడంతో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేశారు.

రైతులకు చట్టాలపై అవగాహన ఉండాలి

● డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య

రైతులకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఉత్తరయ్య

పెద్దమందడి, మార్చి 22 : రైతులు వ్యవ సాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి రజిని ఆదేశాల మేరకు రైతులకు రైతు చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై న్యాయ అవగా హన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుల్లో ఉత్తరయ్య మాట్లాడుతూ నాణ్య మైన విత్తనాలు రైతులకు అందిం చడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొం దించినట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మినా, నకిలీ ఉత్పత్తులను అందించిన కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఉచిత న్యాయ సలహాలు పొందడం కోసం 15100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్‌చే యాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భీమయ్య, రైతులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య ఉన్నతంగా నిలబెడుతుంది

గోపాల్‌పేట, మార్చి 22 : విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య భవిష్య త్తో ఉన్నతంగా నిలబెడు తుందని విశ్రాంత ఐఏఎస్ అధికారి చిన్న వీరభద్రుడు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పద్మావతీ గార్డెన్స్‌లో స్థానిక తొలకరి చినుకులు పాఠశాల చిన్నారులల అన్యువల్ డే ఫంక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతి థిగా వీర భద్రుడు హాజరై మాట్లాడారు. పాఠశాల చిన్నారులు చదువుతోపాటు, ఆటా, పాటల్లో ప్రతిభ కన బ చడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వా హకురాలు పరిమళ, ఉపాధ్యాయుర్లా ళ్లు ఆయన అభినందించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉన్నారు.

సమస్యలపై పోరాడితే.. అక్రమ అరెస్టులా ?

గద్వాల : నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

గద్వాల, మార్చి 22 : కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని ఆందోళనలు చేస్తే వారిని అక్రమ అరెస్టులు ఏమిటని ఖండిస్తున్నట్లు సీఐటీయూ నాయకుడు నర్సింహ పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ వెళ్లిన కార్మికుల అరెస్టులను నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌర స్తాలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన, హమాలీ, ట్రాన్స్ పోర్టు, బీడీ కార్మిక రంగాలకు సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న హైదరాబా డ్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా కార్య క్రమానికి సీఐటీయూ పిలుపు నిచ్చిందన్నారు. కాని ప్రభుత్వం మహా ధ్నా కార్య క్రమానికి వెళ్ల నీయకుండా కార్మిక వర్గాన్ని ఎక్కడికక్కడే జిల్లాలో అరెస్ట్ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఒకటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. కార్మికులు సమస్యలు పరిష్కరించాలని పోరాడు తుంటే వారి ఇండ్లకు వెళ్లి అర్ధరాత్రి అరెస్ట్‌లు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. కార్య క్రమంలో కార్మికులు గట్టన్న, రాజేశ్, హరికృష్ణ, శేఖర్, దౌలమ్మ, పార్వతమ్మ పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో..

పాన్‌గల్, మార్చి 22 : తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న కార్మిక వర్గ సభ్యుల అక్రమ అరెస్టులను ఖండించాలని సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి రాము కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సమస్యల పరి ష్కారానికి సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 21న మహా ధ్నా కార్యక్రమానికి హైదరాబాద్‌కు తరలి వెళ్లిన భవన నిర్మాణ, హమాలీ, ట్రాన్స్ పోర్టు తదితర రంగాలకు చెందిన కార్మికులను పోలీసులు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన హామీలను నెర వేర్చాలని, కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

డాక్టరేట్ అవార్డు గ్రహీతకు సన్మానం

రాంబాబును సన్మానిస్తున్న ఎంఈవో శ్రీనివాసులు

పాన్‌గల్, మార్చి22 : మండలానికి చెందిన రాంబాబు తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయరంగంపై యాంత్రీకరణ ప్రభావం అనే అంశంపై పరి శోధ చేసి ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా డాక్టరేట్ పట్టా పొందారు. ఈ నేపథ్యంలో మండల విద్యా శాఖ తరపున శ్రీనివాసులు అధ్వర్యంలో శనివారం రాంబా బుశాలువా ఘనంగా సన్మానించారు. విద్యార్థి దశనుంచే నిర్దిష్ట లక్ష్యంతో చదివి వారు జీవితంలో ఉన్నతంగా రాణించేందుకు ఒక చక్కటి ఉదా హరణ అని తెలిపారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్, ప్రేమ్‌కుమార్, సీఆర్పీలు తదితరులు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

అయిజ : పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

వనపర్తి టౌన్, మార్చి 22 : మండలంలోని చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెలిమి సంస్థ అధ్యక్షుడు సిద్ది రవి ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ జల దిన త్సోవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏడో తరగతి విద్యార్థులకు తాగునీటి బాటిళ్లలో నీరు ఇచ్చి నీటి యొక్క అవ శ్యకతను వివరించారు. ఈ సందర్భంగా తెలుగు బాషా ఉపాధ్యా యుడు గిరిరాజాచారి మాట్లాడుతూ రాబోవు తరాల వారికి మంచి నీటి యొక్క అవ శ్యకత గురించి తెలియ జేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నీటిని ఎలా సంర క్షించాలనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోవాలి

గట్టు, మార్చి 22 : నీటిని పొదుపుగా వాడు కోవాలని భవిష్య భారత్ ఎల్‌టీ మైండ్ ట్రీ ఫౌండేషన్ సీవో హలీంపాషా కోరారు. మండలంలోని పెంచికలపాడులో జల దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నీటి ప్రాముఖ్యతను తెలియ జేశారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన చెక్‌డ్యాంను రైతులు ప్రారంభించారు. కార్య క్రమంలో రైతులు శివప్ప, గోవిందు, మల్లయ్య, జమన్న, సతీశ్, ఉరుకుందు, కోటన్న పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలి

అయిజ, మార్చి 22: ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎంఈవో రాములు అన్నారు. శనివారం అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జెడ్పీహై స్కూ ల్ బాలుర పాఠశాలలో 60మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వ హించారు. జలమే జగతికి జీవనాధారమని, ప్రతిఒక్కరూ జలాలను వృథా చేయకుండా అరికట్టాలన్నారు. నీటిని వృథా చేయొద్దని, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని భూగర్భ జలాలను పెంచాలన్నారు. వర్షపు నీటిని ఒడిసి పట్టు కోవాలని, నీటి కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, తిమ్మప్ప, పరశురాముడు పాల్గొన్నారు.

జాగ్రత్త వహించాలి

గట్టు, మార్చి 22 : ఎండల తీవ్రత దృష్ట్యా ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఎంపీడీవో చెన్నయ్య ఉపాధిహామీ కూలీలకు సూచించారు. బలిగేరలో జరుగుతున్న రోడ్డు ఫార్మేషన్ పనులను ఆయన శనివారం పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ అధికారులు సూచించిన విధంగా నిర్ణీత కొలతల్లో పనులు చేపడితే మంచి వేతనం లభిస్తుందని స్పష్టం చేశారు. ప్రతి కూలీ తమ అకౌంట్‌కు కైవైసీ సరిచూసు కోవాలని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశా రు. కార్య క్రమంలో ఏపీవో స్వామి, టీఏ దర్శనం, మేటి ఉన్నారు.

బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వనపర్తి టౌన్, మార్చి 22 : యువతను బెట్టింగ్‌కి ఆకర్షితులను చేస్తూ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్(ఎన్ఎ స్యూ ఐ), తెలంగాణ విద్యార్థి పరి షత్ (టీజీవీపీ) విద్యార్థి నాయకులు శనివారం ఎస్పీ రావుల గిరి ధ్‌కు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లాలో యువత పెద్దఎత్తున ఆన్‌లైన్, అప్‌లైన్ బెట్టింగ్‌కి ఆకర్షితమవుతున్నారని, ఈ బెట్టింగ్ కార ణంగా యువత తమ భవి ష్యత్‌ను నాశనం చేసుకుం టున్నారన్నారు. బెట్టింగ్‌లను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసు కోవాలని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆయా సంఘాల నాయకులు దివాకర్ యాదవ్, మహేశ్, ఆశోక్, చింటూ, రోహిత్, వంశీ, శివ ఉన్నారు.

చెరువు కట్ట పరిశీలన

గోపాల్‌పేట, మార్చి 22 : మండలంలోని బుద్ధారం పెద్ద చెరువు రిజర్వాయర్‌గా మారనుంది. ఇందుకు సంబంధించి గతంలో జీవో వెలువడగా, శనివారం వనపర్తి ఆర్డీవో సుబ్రహ్మణ్యం చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు బండ్ (కట్ట) పనులు త్వరలో ప్రారం భిం చాయన్నారు. ప్రస్తుతం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో 110 ఎకరాలు మునిగి ఉందని, బఫర్ జోన్ ఇంకా 100 ఎకరాలు అవసరం ఉందని పూర్తి స్థాయి సర్వే కూడా అయిపోయిందన్నారు. అనంతరం ఆయన గండి శ్రీఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SPOKEN ENGLISH
★ Spoken English for VIPS at Home (Political Leaders / Officers / Business persons) కేవలం 15 రోజుల్లోనే (రోజు 2 గంటలు) మీ ఇంటికే వచ్చిఈజీగా ఇంగ్లీష్‌లో ఎలా మాట్లాడాలో నేర్పించబడును. Training by A.Venkat Reddy, AVR Institute of Spoken English. Cell No.8187041458.
NT-MBNR

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ।। 530 Sft. 18-28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారంచు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున